RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 168 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 23-9-2025 పేజీలు -8 | వెలః రూ. 5.00

### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

అలతినలతి యాగడాల తోడ మనల
కోపగించువారె కొంతతడవ
మంచిమాటతోడ మమతలు పంచెడి
మిత్రులున్న మీరు విడువకండి

మీ
నలుమాసు విజయప్రసాద్
తెలుగు బోధకులు,కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




# స్వదేశీ ఉత్పత్తులను వాడండి

- దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం
- ప్రజలకు మోడీ బహిరంగ లేఖ

న్యూఢిల్లీ,
నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన @"T సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన రేట్లు- 375 వస్తువులపై వర్తిస్తాయని -మిగతా 2 లో



## పైలట్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం..

- ఎయిరిండియా ప్రమాదంపై సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,
అహ్మదాబాద్ లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలెట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది.ఏఏఐబీ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ -మిగతా 2 లో

## రహదారుల నిర్మాణానికి త్వరగా
# భూసేకరణ

రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి

- భూ సేకరణ విషయంలో మానవీయ కోణం
- రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి
- చిన్నచిన్న కారణాలతో పనులు ఆలస్యం కారాదు
- రహదారుల నిర్మాణపై ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలోమానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగేలాభాలనురైతులకు వివరించి పక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులనుత్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతనప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ -మిగతా 2 లో



## జీఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

- అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరణ
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు


భువనగిరి,
జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోడీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గగలదని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన -మిగతా 2 లో



## ఎల్ఎస్-6 బాంబులతో పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ అటాక్..

- ఖైబర్ ఫక్తున్‌ఖ్వాలో 30 మంది మృతి

న్యూఢిల్లీ,
ఖైబర్ ఫక్తునఖ్వా ప్రావిన్సులో ఓ గ్రామంపై పాకిస్థాన్ వైమానిక దళందాడి చేసింది. ఆ దాడిలో సుమారు 30 మంది గ్రామస్థులు మరణించినట్లు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున 2 గంటలకు ఈ అటాక్ జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. పాకిస్థాన్ యుద్ధ విమానాలు 8 ఎల్ఎస్-6 బాంబులను తిరహ్ లోయలో ఉన్న మాత్రే దారా గ్రామంపై జార విడిచింది. ఆ బాంబుల వల్ల భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. అనేక మంది గాయపడినట్లు స్థానిక మీడియా పేర్కొన్నారు.బాంబులు జారవిడిచిన ప్రాంతం నుంచి అనేక ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. చాలా హృదయవిదారకర పరిస్థితి అక్కడ ఉన్నది. చిన్నారుల మృతదేహాలను కూడా పడి ఉన్నట్లు గుర్తించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు ప్రక్రియ కొనసాగుతున్నది. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.గతంలో -మిగతా 2 లో



## నగరంలో మరోమారు కుంభవృష్టి

- భారీ వర్షంతో తల్లడిల్లిన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

హైదరాబాద్,
రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. -మిగతా 2 లో




## దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు కూల్చండి

- పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమ్మ రాజ్యం అంటు పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల


మేడ్చల్,
హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో -మిగతా 2 లో

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా



- 34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 చెల్లింపు

హైదరాబాద్,
దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. -మిగతా 2 లో




## ఈ అధికారి మాకొద్దు..

- ముక్తకంఠంతో టీఎన్జీవో, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్ డిమాండ్....
- యాదాద్రి జిల్లా డీఎస్సీడివో కార్యాలయ ముట్టడి...
- డీఎస్సీడీవో గెరావ్ ...

**యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్ 22, (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రోజురోజుకు ఆగడాలు మితిమీరి సిబ్బందిపై నానా శాడిజం చేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా డీఎస్సీ డివో అధికారి మాకొద్దని టీఎన్జీవో యాదాద్రి జిల్లా శాఖ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్, యాదాద్రి భువనగిరి జిల్లా డీఎస్సీడీవో కార్యాలయమును ముట్టడించింది. అదేవిధంగా ఒంటరి మహిళ ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేసి బూతు పురాణాన్ని అందుకున్న యాదాద్రి జిల్లా డీఎస్సీడీవోను ఉద్యోగ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి నిలదీశాయి. -మిగతా 2 లో



## మూడు విడతల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు!



- నవంబర్ 5 నుంచి 15 వరకు..

న్యూఢిల్లీ
బీహార్‌లో అసెంబ్లీ గడువు మరో రెండు నెలల్లో ముగియనుంది. దీంతో ఎన్నికల ఏర్పాట్లను కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఛాత్ పూజా సంబురాలు ముగిన తర్వాత ఎన్నికల ప్రక్రియ చేపట్టాలనే యోచనలో ఉన్న ఈసీ.. నవంబర్ 5 నుంచి 15 వరకు మూడు దశల్లో నిర్వహించనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలోలానే ఈ సారి కూడా మూడు దశల్లో ఎలక్షన్లను నిర్వహించనున్నట్లు ఇండియా టుడే వర్గాలు వెల్లడించాయి. వచ్చే వారం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీహార్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తారు. అనంతరం అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని పేర్కొంది.బీహార్ అసెంబ్లీ కాలపరిమితి నవంబర్ 22వ తేదీన ముగుస్తుంది. -మిగతా 2 లో

## పైలట్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం..

(మొదటి తరువాయి)

దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో లకు నోటీసులు ఇచ్చింది.కాగా ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్ మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో అవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఆగినట్లు నివేదికలో పేర్కొంది. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని, ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది.ఏఏఐబీ ప్రాథమిక నివేదిక వెల్లడైన తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారని ఊహాజనిత వార్తలు ప్రచురితమయ్యాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇలాంటి చర్యలు బాధ్యతారాహిత్యమని ఏఏఐబీ ఖండించింది. ఈ నేపథ్యంలో ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషన్‌లు దాఖలయ్యాయి. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ఫ్లైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని పిటిషనర్‌ల తరఫు న్యాయవాది కోరారు.దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఏఏఐబీ తుది నివేదికలో పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తామని ప్రశ్నించింది.

## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు–, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు– సవరణలతో భారతీయులు 2.5 లక్షల కోట్లు– ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు– పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్‌లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీ–తత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువులపై రేట్లు– తగ్గుతాయి. టీ–వీలు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్ల వంటి వస్తువులపై కూడా తగ్గించారు. ఔషధాలపై 12శాతంనుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన వ్యాధులకు కీలకమైన ప్రాణాలను రక్షించే మందులను పూర్తిగా పన్ను నుంచి మినహాయించారు.

### ఎల్ఎస్-6 బాంబులతో పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ అటాక్..

(మొదటి తరువాయి)

కూడా ఖైబర్ ప్రావిన్సులో కౌంటర్ టెర్రరిజం కార్యకలాపాలను నిర్వహించారు. అనేక మంది పౌరులు అక్కడ ఆ దాడుల్లో ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. పాకిస్థాన్‌లో ఇటీవల ఉగ్రవాద కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. పాకిస్థాన్ ఇన్‌స్టిటయూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూర్టీ స్టడీస్ నివేదిక ప్రకారం ఉగ్ర దాడులు 42 శాతం పెరిగాయి. జనవరి నుంచి ఇప్పటి వరకు 74 సార్లు ఉగ్రదాడి జరిగినట్లు డేటా చెబుతున్నారు. వాటిల్లో 90 మంది మరణించారు. అయితే ఉగ్రవాద ప్రభావిత ప్రావిన్సుల్లో ఖైబర్ ఫక్తున్‌ఖ్వా మొదటి స్థానంలో, బలోచిస్తాన్ రెండో స్థానంలో ఉన్నాయి.

## జిఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

(మొదటి తరువాయి)

విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు– సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీఎస్ రవీందర్, ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు కూల్చండి

(మొదటి తరువాయి)

ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు–, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటున్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు–న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు.

# రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ

(మొదటి తరువాయి)



శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులువేగవంతంచేయాలని సూచించారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై సెం ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్రవేయాని సీఎం కోరారు...భారత్ ఫ్యూచర్సిటీ–అమరావతి–మచిలీపట్నం 12వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యూచర్ సిటీ–లో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు– చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానులమధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకురవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్–విజయవాడల మధ్య 70కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు– సరకురవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంతరద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలనిపేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోతక్షణమేరంగంలోకి దిగి పీఎంగతిశక్తి లేదా మరేపథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు– అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్–శంషాబాద్ ఎయిర్‌పోర్ట్–అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉంటు–ందని.. లాభసాటిమార్గమని సీఎం అన్నారు. హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో రావిర్యాల–మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలందేవస్థానం, శ్రీశైలంరిజర్వాయర్, –టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలోహైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్–మన్నెగూడ రహదారిలోమర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్–మంచిర్యాల–నాగ్‌పూర్ నూతనరహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు. మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–163జి), ఆర్మూర్– జగిత్యాల–మంచిర్యాల (ఎన్‌హెచ్–63), జగిత్యాల–కరీంనగర్ (ఎన్‌హెచ్–563), మహబూబ్‌నగర్–మరికల్–దియోసుగూర్ (ఎన్‌హెచ్–167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయనికలెక్టర్లుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదలచేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులుత్వరగాచేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లనుహెచ్చరించారు. భూ సేకరణలోఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడంసరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు– కాలాకుజాబితాలను అప్‌లోడ్ చేయాలనికలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారంనిర్ణయం, పంపిణీ విషయంలోఅలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు– వేస్తామని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనంవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలనిసీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ– అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలుచేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ఎలాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్స్ లేకపోవడంతోఅనుమతులుఆలస్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలోఅవసరమైనవ్యయంభరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలోచొరవ చూపి అటవీఅనుమతుల పక్రియను త్వరగా పూర్తి చేయాలనిపీసీసీఎఫ్డాక్టర్సువర్ణకు సీఎం సూచించారు. తమకార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## నగరంలో మరోమారు కుంభవృష్టి

(మొదటి తరువాయి)

బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు– జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హైటెక్ సిటీ, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు– పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్–రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు– హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25,

## మూడు విడ తల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు!

(మొదటి తరువాయి)

అప్పటిలోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సంస్కరణలు వివాదాస్పదయ్యాయి. సుమారు 65 లక్ష మందికిపైగా ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితా ప్రకటించనుంది. అయితే ఈసీ చర్యలపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తుది జాబితా చట్టవ్యతిరేకంగా ఉన్నట్లయితే మొత్తం ఓటరు లిస్టును రద్దు చేస్తామని స్పష్టం చేసింది.కాగా, 2020లో కూడా బీహార్ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. మొత్తం 243 స్థానాల్లో అక్టోబర్ 28న 71 చోట్ల, నవంబర్ 3న 94 సీట్లలో, నవంబర్ 7న 78 స్థానాల్లో పోలింగ్ నిర్వహించారు. ఫలితాలను నవంబర్ 10న వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగా, ఆర్జేడీ నేతృత్వంలోని ఇండియా కూటమి ప్రతిపక్షానికే పరిమితమైంది.

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సి(మొదటి తరువాయి) 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు– బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఈ అధికారి మాకొద్దు

(మొదటి తరువాయి)

మహిళా ఉద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మానసిక వేదనకు గురిచేసిన యాదాద్రి డి ఎస్ సి డి ఓ తక్షణమే వివరణ ఇవ్వాలని సంఘాలన్నీ డీఎస్సీడీవోను నిలదీశాయి. ఫైళ్ళకు మోక్షం కలిగించకుండా కొర్రీలు పెడుతూ అసలు పని పక్కకు పెట్టి, చికాకు తెప్పిస్తున్న ఆ అధికారి మాకొద్దు అంటూ నినాదాలు ఇచ్చారు. తమ బాధలు చెప్పుకోవడానికి ఇటీవల కలెక్టర్ ను కలవడానికి వెళ్లిన జిల్లా కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది పట్ల కక్ష సాధింపు వైఖరిని అవలంబిస్తూ శాడిజాన్ని చూపిస్తున్న అధికారి కింద పనిచేయలేమంటూ యావత్ జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది మరియు హాస్టల్ వెల్ఫేర్ అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు భగత్ కు మెమోరాండం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఎన్జీవో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భగత్, కార్యదర్శి ఖదీర్, కోశాధికారి కే.శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, మాటూరు అశోక్, వెంకట కృష్ణ రెడ్డి, వెంకట రాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు శైలజ రేఖల, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆనంద్, బి.సోనీ జి.ప్రసన్న, రమాదేవి, విశ్వనాథం, అశోక్, నాగ సైదులు, ఇంద్ర, జగదీష్, తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయవర్ధన్ సూపరింటెండెంట్ జ్యోతిర్మయి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 2025 సెప్టెంబర్ 23, మంగళవారం తెలుగు పంచాంగం




**మాసం -పక్షం**
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం
**తిథిః**
ద్వితీయ: Sep 23 02:56 AM - Sep 24 04:51 AM
తృతీయ: తర్వాత
**నక్షత్రం**
హస్త: Sep 22 11:24 AM - Sep 23 01:40 PM
చిత్ర: Sep 23 01:40 PM - Sep 24 04:16 PM
**శుభ సమయాలు**
అమృతకాలం: 07:05 AM - 08:50 AM
అభిజిత్ ముహూర్తం: 11:44 AM - 12:32 PM
బ్రహ్మ ముహూర్తం: 04:32 AM - 05:20 AM
**అశుభ సమయాలు**
రాహుకాలం: 3:08 PM - 4:38 PM
యమగండం: 9:08 AM - 10:38 AM
గులికా: 12:08 PM - 1:38 PM
దుర్ముహూతాలు: 8:32 AM - 9:20 AM,
10:56 PM - 11:44 PM
వర్జ్యం: 10:32 PM-12:18 AM

# బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారి దర్శనం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆద్యంతం ఆధ్యాత్మికతతో నిండిన ప్రత్యేక కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి కృపాకటాక్షం ప్రసాదించారు. ఆలయ ప్రాంగణం సాంప్రదాయ శోభతో మెరిసిపోగా, భక్తుల సందడి ఆలయాన్ని పుణ్యక్షేత్రంగా మార్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రామ్మోహన్, రమేష్ల దంపతులు హోమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యదర్శి నరసింహ, డాక్టర్ శ్రీనివాస్, శ్రీను, అర్థం లక్ష్మయ్య, పాండయ్య, చంద్రశేఖర్, విష్ణువర్ధన్, కండె సుమన్, తేజ, నాగరాజు తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు.

# "ప్రజావాణి"లో 318 దరఖాస్తులు

● అధికారుల స్పందన

**కరీంనగర్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో 318 దరఖాస్తులు అందాయి. అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.




# నంద్యాల సోనా, పొగాకు పంటలను ప్రభుత్వం ఆదరించాలి



**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నంద్యాల జిల్లాలో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన నంద్యాల సోనా వరి పంట కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కల్పించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ సోమవారం అసెంబ్లీ లో కోరారు ఈ పంటను రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని పంటపై రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని ఆమె గుర్తు చేశారు అలాగే పొగాకు పంటకు సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో రైతులు పండించిన పంటను అమ్ముకోలేక పోతున్నారని ఆమె అన్నారు ఈరెండుపంటలను ప్రభుత్వం గుర్తింపు కల్పించి ఆదుకోవాలని అన్నారు

# కొనసాగుతున్న యూరియా సరఫరా


పిఎసిఎస్ మాడుగుల వద్ద యూరియా పంపిణీని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

**మాడుగుల, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల మండలంలోని పిఎసిఎస్ వద్ద సోమవారం 60 టన్నుల యూరియాను, అదనంగా 20 టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశారు. మొత్తం 61 టన్నుల యూరియా మండలంలోని రైతుల అవసరాలకు సరఫరా చేయడం జరిగింది. రేపు మరో 25 టన్నుల యూరియా పిఎసిఎస్‌కు, 25 టన్నులు గ్రోమోర్ సెంటర్‌కు రానున్నట్లు సమాచారం.రైతు సోదరులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారి డి. అరుణ కుమారి భరోసా ఇచ్చారు. యూరియా లభ్యతపై స్పష్టత ఇచ్చిన ఆమె, అవసరమైనంత మేరకు సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.

# లంబాడా వర్గానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి




**మాడుగుల, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లంబాడా సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ గాంధీ భవన్ ముట్టడికి బయలుదేరిన ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్ కుమార్ నాయక్‌ను మాడుగుల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. "ఎన్ని అరెస్టులు చేసినా మా ఉద్యమం ఆగదు. గ్రామస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓటు లేకుండా చేస్తాం" అని ఆయన హెచ్చరించారు.

# ఎలిగేడులో డబల్ రోడ్డు నిర్మాణం

● అభివృద్ధికి బాట



**ఎలిగేడు, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రంలోని నూతన పెట్రోల్ బంక్ నుండి సుల్తానాపూర్ శివారు వరకు నిర్మిస్తున్న డబల్ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 6 కోట్ల నిధులతో చేపట్టిన ఈ రహదారి మండలానికి మణిహారంగా మారనుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొరవతో రోడ్డు విస్తరణతో పాటు పోలీస్ స్టేషన్, సిసి రోడ్లు వంటి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. కొలతలపై ఒత్తిడి ఉన్నప్పటికీ, అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్న ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. "రహదారి పూర్తైతే వాణిజ్య, రవాణా రంగాల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుంది" అని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

● చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆవుల యాదయ్య



**మహేశ్వరం,సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
డబ్లుగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగిస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు వైద్య సహాయం అందిస్తున్నామని మహేశ్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల యాదయ్య తెలిపారు. ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రోగులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు మున్సిపాలిటీ సహకారం కోరుతూ కమిషనర్ కు బీజేపీ వినతి



**ఆమనగల్లు, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు పట్టణంలో అక్టోబర్ 2న జరగబోయే దసరా మహోత్సవాలను పురస్కరించుకుని, ప్రజల సౌకర్యం, భద్రత, ఉత్సవాల వైభవం దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కమిషనర్ కి నాయకులు వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చి, అమ్మవారి శోభాయాత్రకు మార్గాన్ని సజావుగా చేయాలని కోరారు. గాంధీ విగ్రహం నుండి జూనియర్ కాలేజీ గ్రౌండ్ వరకు ఉరేగింపు అనంతరం రావణ దహనం కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో, ఆ మార్గమంతా తగిన లైటింగ్, బారికేడ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తండాల ప్రాంతాల్లో కూడా దసరా రాత్రి వేళ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ నెంబర్ చెక్కల లక్ష్మన్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, రాములు నాయక్, ఫాషాభాయ్, రవిరాథోడ్ తదితర బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్లు వెంటనే పెంచాలి

● దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన




**కీసర, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కీసర మండలం కుందన్‌పల్లి పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, గీత చేనేత కార్మికులు కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వికలాంగుల సేవా సమితి గౌరవాధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ"ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ. 6000, మిగతా ఆసరా పింఛందారులకు రూ. 4000 ఇవ్వాలని ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చిన 20 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరం. ప్రతినెల మొదటివారంలోపే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నాయకులు మోడీగారి నరసింహ, అల్లాజీ యాదవ్, దత్తు, వెంకటస్వామి, శోభారాణి, కటాక్షమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పింఛన్ల పెంపు కోసం చేపట్టిన ఈ ఆందోళనకు స్థానికంగా విశేష స్పందన లభించింది.

# చర్చ్ ఆవరణలో లైట్లు ఏర్పాటు చేయండి

●ఎంబీ ఉమెన్స్ కమిటీ వినతి



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చ్ ఆవరణలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని ఉమెన్స్ కమిటీ సభ్యులు సోమవారం మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. వర్షాల కారణంగా పాములు, తేలు బెడద పెరిగిందని, సాయంకాల ప్రార్థనల సమయంలో లైట్లు లేక మహిళలు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నల్లవెల్లి రోడ్డులోని పాడైన ప్రాంతాన్ని వెంటనే మరమ్మతు చేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రారంభమైన దసరా ఉత్సవాలు

**అల్లగడ్డ సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో దసరా ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి ప్రధానంగా మండల కేంద్రాల్లోని ఆర్యవైశ్య వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాల్లో అమ్మవారిని వివిధ అలంకారాలలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు ఆళ్లగడ్డ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు హరీష్ బాబు సమక్షంలో వేద పండితులు అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలను నిర్వహించారు

# అమీర్‌పేట్‌లో ఘనంగా దుర్గామాత ప్రతిష్ఠా

● ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు



**మహేశ్వరం,సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో.. ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత ప్రతిష్టా పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారికి గ్రామ పెద్దలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ:-గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంచుతాయి,యువత సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలి అని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంరక్షనే దేశ భవిష్యత్తు

● ఉచితంగా అగ్రి రిమోట్ యంత్రాల పంపిణీ



**కల్వకుర్తి, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా బోర్ మోటర్ ఆన్-ఆఫ్ చేసే అగ్రి రిమోట్ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత, యువజన అధ్యక్షుడు శివ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"రైతులు పంటలకు నీరు పెట్టే సమయంలో స్టార్టర్ బాక్స్ వద్ద కరెంటు షాక్, పాము కాటు వంటి ప్రమాదాలకు గురవుతున్నారు. 2 కిలోమీటర్ల దూరం వరకు రిమోట్ ద్వారా మోటర్ ఆన్-ఆఫ్ చేయగలిగే ఈ యంత్రం వల్ల ప్రాణ నష్టం తగ్గుతుంది" అని వివరించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ"యువత రైతుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం" అని ప్రశంసించారు. కార్యక్రమంలో మండల వెటర్నరీ అసిస్టెంట్ ప్రణిత, సేవా బృంద సభ్యులు హరీష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఊర చెరువు సమస్యపై బీజేపీ ఆగ్రహం

● బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు



**ప్రజ్ఞాపూర్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఊర చెరువు సమస్యను పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పరిష్కరించలేకపోయారని, ఇప్పుడు బీజేపీపై విమర్శలు చేయడం అర్హతలేని చర్య అని బీజేపీ నాయకులు మండిపడ్డారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, యువ నాయకుడు గాడిపల్లి అనూప్ మాట్లాడారు."పార్లమెంట్ ఎన్నికల్లో గజ్వేల్ మున్సిపల్‌లో బీజేపీకి మెజార్టీ వచ్చింది. ప్రజల సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న భాస్కర్‌ను విమర్శించడం తగదు. చెరువు నీరు రోడ్డు మీదికి రావడం మీ వెంచర్ వల్లే. జెసిబితో తవ్వించిన రోడ్డు నిజం కాదా?" అని వారు ప్రశ్నించారు. "ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం పెట్టే అర్హత మీకు లేదు. బీజేపీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇకపై సహించేది లేదు" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కమ్మరి శ్రీను, నత్తి శివకుమార్, చెప్యాల వెంకటరెడ్డి, రామచంద్ర చారి, నాయిని సందీప్ కుమార్, మదుగురి నరసింహ ముదిరాజ్, కొలుపుల నరేందర్, ఏల్ల మధు, గాడిపల్లి బలరాం, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రింగ్ రోడ్ భూ నిర్వాసితుల అవగాహన

## మొదటి అలైన్‌మెంట్‌నే అమలు చేయాలి





**ఆమనగల్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్ పట్టణంలోని వెంకట నరసింహ గార్డెన్‌లో రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల భూ అవగాహన సదస్సు సోమవారం నిర్వహించబడింది. మాడుగుల, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల నుండి పెద్ద ఎత్తున భూ నిర్వాసిత రైతులు హాజరయ్యారు. కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను మార్చడం అన్యాయం. వంశపారంగా వ్యవసాయం మీద ఆధారపడే పేద రైతుల భూములను కాపాడాలి. మొదట ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌ను అమలు చేయాలి" అని డిమాండ్ చేశారు. "ధర్మం మన వైపే ఉంది, రైతు సంఘం ఎల్లవేళలా పోరాటానికి ముందుంటుంది" అని స్పష్టం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య మాట్లాడుతూ"రైతుల భూముల కోసం ఐక్యంగా పోరాడాలి. పెట్టుబడిదారులకు మద్దతుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి" అని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి మాట్లాడుతూ"రాజకీయాలు వ్యాపారంగా మారాయి. రైతుల ఐకమత్యమే భూములను కాపాడుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక రామచందర్, పి. అంజయ్య, ఎమ్. యాదయ్య, గుమ్మడి కురుమయ్య, పిప్పళ్ల శివశంకర్, దొడ్డి పరమేష్, గడిగ వెంకట స్వామి, పబ్బతి శ్రీను, సంజీవరెడ్డి, జైపాల్ రెడ్డి, లక్ష్మయ్య, కొత్తపల్లి రాములు, నరసింహ, శంకర్, ఆరోగ్య రెడ్డి, చిట్టెమ్మ, రాములమ్మ, నిర్మలమ్మ, సువర్ణ, ఎల్లమ్మ, కళ్యాణ్ నాయక్, శంకర నాయక్, శ్రీకాంత్, కరుణలత, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంగూడ ముంపు ప్రాంతాలలో పర్యటించిన నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు అందెల

● నాటి బి.ఆర్.ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం వల్లే ముంపు

● శ్రీరాములు అందెల





**బడంగ్పేట్,సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ గ్రామంలో గల సాయి దుర్గా కాలనీ, బృందావన్ కాలనీ,పంచాయతీరాజ్ కాలనీ,శ్రీనివాసపురం కాలనీ,గడ్డం ఎన్క్లేవ్,ఆదిత్య నగర్ కాలనీలు గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా మునిగిపోయి తాగునీరు,మురుగు కాలువల నిర్వహణ లేని పరిస్థితుల్లో ఇండ్లలోకి నీరు ప్రవేశించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి ఈరోజు ఉదయాన్నే రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆయా కాలనీలలో పర్యటించారు.స్థానిక ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించాయని...గతంలోనూ ఇప్పుడు ఏ ప్రభుత్వం ఉన్న వర్షాకాలం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కి ఫోన్ చేసి పరిస్థితిని వివరించిన శ్రీరాములు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా నివారణ చర్యలు తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు.కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్,గడ్డం లక్ష్మా రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి మధుసూదన్ రెడ్డి,జంగా రెడ్డి,కార్యదర్శి మంజులా రాణి,కోశాధికారి జనార్ధన్ రెడ్డి,బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పర్యటించారు.

# మండపాల్లోకి దుర్గాదేవి ఆగమనం.

**ఎలిగేడు, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు జరిపేందుకు ఆలయ ఉత్సవ కమిటీలు సిద్ధమయ్యాయి. మండపాల్లో దుర్గాదేవి ప్రతిష్టాపనకు అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. అమ్మవారికి ఆహ్వానం పలుకుతూ వేద పండితులు పవిత్రమైన వేదమంత్రాలతో మండపాల్లో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. వివిధ గ్రామాల్లోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసారి పెద్ద సంఖ్యలో భక్తులు దుర్గాదేవి దీక్ష మాలలు ధరించి అమ్మవారిని శక్తి స్వరూపిణిగా పూజించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఉత్సవ కమిటీలు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. మండపాల్లో కుంకుమ పూజలు, అన్నదానం, ఆచార సాంప్రదాయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీలు



తెలిపారు.రంగురంగుల దీపాలు, అత్యద్భుతమైన కళాఖండాలు, మండపాలు సిద్ధం చేశారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించుకుని దుర్గామాత కృపకు పాత్రులు కావాలని పండితులు సూచించారు.ఎలిగేడు హనుమాన్ నగర్ శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం లో దుర్గామాత దీక్ష తీసుకున్న వారిలో పురుషోత్తం అజయ్, ముంజంపల్లి సమ్మయ్య, ముంజంపల్లి రాజేశం, పల్లెర్ల శ్రీకాంత్ ,బొమ్మ రాజు, అడ్డగుంట రాజు, తదితరులు ఉన్నారు.



అమ్మవారి దీక్షలు తీసుకున్న భక్తులు

# ఓర్వకల్ సింగల్ విండో చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రావు...

**ఓర్వకల్లు సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండల కేంద్రంలోని ఓర్వకల్ సొసైటీ డైరెక్టర్ గా నియమితులైన సుధాకర్ రావు, సభ్యులు భాస్కర్ రెడ్డి,బ్రాహ్మణపల్లె కమ్మ రాజశేఖర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అభివృద్ధి కృషి చేస్తామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం మా మీద



నమ్మకం ఉంచి ఇచ్చినటువంటి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలియజేశారు. తదనంతరం మండలంలోని టిడిపి నాయకులు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు దుగ్గుపాటి నాగిరెడ్డి,గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, యు శ్రీనివాసులు, రామ కోటేశ్వరరావు, చంద్రశేఖరప్ప, మన్మధరావ్, మొలకల వెంకటేశ్వర్లు, నాగభూషణం శెట్టి, శోభన్,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీలగిరి ఎక్స్ ప్రెస్ ఎఫెక్ట్

● కోలాన్ గూడా.. గ్రామస్తులతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
● పేపర్లో వచ్చే వార్తలకు స్పందించి.. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి


www.neelagiriexpress.in
29 Aug 2025 - Page 4

కోలాన్ గూడా-ఎలిమినేడు రహదారి బీభత్సం

గ్రామస్తుల ఆగ్రహం

కందుకూర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)




( కందుకూర్ సెప్టెంబర్ 22: నీలగిరి ఎక్స్ ప్రెస్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా నుండి ఎలిమినేట్ వరకు రహదారి పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత పది సంవత్సరాల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంకర పైకి తేలి మూలమలుపులలో బైకులు బోల్తా పడుతున్న రహదారి మరమ్మతులు చేయకపోవడం వల్ల ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎన్నిసార్లు ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు చెప్పిన పట్టించుకో లేదు ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపించాలి అని గ్రామస్తులు డిమాండ్ చేశారు ఫ్యూచర్ సిటీ పేరుతో అభివృద్ధి చెబుతున్న ప్రాంతానికి ఆనుకొని ఉన్న గ్రామ రహదారి ఈ విధంగా ఉండడం దారుణమని ఇకనైనా అధికారులల్లో మార్పు వచ్చి వెంటనే రోడ్డు వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ పేపర్లలో వచ్చిన వార్తలకు గ్రామంలో ఉన్న పెద్దలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. కొలాన్ గూడా... గ్రామస్తులతో అక్కడ ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుని వెంటనే దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి.. ఒక నెల రోజులలో.. ఈ యొక్క రోడ్డు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు మాజీ సర్పంచ్ గీతా గణేష్, బీసీ సెల్ అధ్యక్షుడు గురికల బీరప్ప, కర్రె బాలకృష్ణ, బండ వేణు, వెంకటేష్, రవీందర్, వి కుమార్ శ్రీకాంత్ రమేష్ ప్రవీణ్ విక్రం శ్రీనివాస్ సేలం రాజశేఖర్ నరేష్ విజయ్ శంకర్ అరవింద్ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# గాజులరామారంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

● బాధితులను పరామర్శించిన ఎంపీ ఈటెల



**గాజులరామారం, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించి నిరుపేదలను రోడ్డున పడేసిన ఘటనపై మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ స్పందించారు. సోమవారం బీజేపీ నాయకులతో కలిసి ఆయన బాధిత ప్రాంతాన్ని సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“కబ్జాదారుల వల్ల నిరుపేదలు రోడ్డున పడుతున్నారు. రెవెన్యూ అధికారుల ప్రోత్సాహంతోనే ఈ దుస్థితి ఏర్పడింది. మొదట్లోనే చర్యలు తీసుకుని ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదు. కబ్జాదారులను అదుపులోకి తీసుకుని, వారి ఆస్తులను జప్తు చేయాలి. దీనికి సహకరించిన అధికారులను సస్పెండ్ చేసి, బాధితులకు న్యాయం చేయాలి” అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్, జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్, మాజీ కౌన్సిలర్ రాజారెడ్డి, గారిగే శేఖర్, రచ్చ చక్రధర్, కృష్ణారెడ్డి, ఎంఎస్ వాసు, ఝాన్సీ, నాగమణి, పులి బలరాం, కంది శ్రీరాములు, పి. శ్రీనివాస్ రెడ్డి, విజేందర్, మురళీకృష్ణ, జ్ఞాని ఈశ్వర్, శ్రీనివాస్ పటేల్, బండారి శ్రీధర్, లక్ష్మణ్, శారద, గడ్డమీది భరత్ కుమార్, రాజు వీరాచారి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాల తొలగింపు బాధితులను పరామర్శించిన కూన శ్రీశైలం గౌడ్

● బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు



**గాజులరామారం, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గాజులరామారం డివిజన్‌లోని బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తీ, అబిద్ బస్తీ, నర్సింహ బస్తీ, శివపురం, మిథులానగర్ ప్రాంతాల్లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో నిరాశ్రయులైన ప్రజలు సోమవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసానికి చేరుకొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ“గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు అమాయక ప్రజలను ఆసరాగా తీసుకొని భూ కబ్జాదారులతో కలిసి అన్యాయం చేశారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజలందరిదీ అనే భావనను విస్మరించారు. బాధితులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తాను” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**బాలాపూర్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆద్యంతం భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవారికి తొలి పూజ అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, నాయకులు టేకుల శశిధర్ రెడ్డి, వంగేటి కొండల్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, తూళ్ళ నరహరి గౌడ్, గండికోట యాదయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన సైన్స్ కళాశాలలో మేధా సంపత్తి హక్కులపై అవగాహన సదస్సు




**కరీంనగర్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాతవాహన విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల సెమినార్ హాల్లో మేధా సంపత్తి హక్కులపై ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. రమాకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా పరీక్షల నియంత్రణ అధికారి పాల్గొన్నారు. డా. ఎన్. పుష్పలత, మనీష్ కీలక ఉపన్యాసాలు ఇచ్చి పేటెంట్స్, కాపీరైట్స్, వ్యక్తిగత హక్కులపై వివరించారు. కార్యక్రమంలో ఐపిఆర్ డైరెక్టర్ డా. నమ్రత, అధ్యాపకులు డా. జయంతి, సరసిజ, రాజు, కిరణ్, విజయ్ కుమార్, జోసెఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన బీసీ బిడ్డ.

**హైదరాబాద్ సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేదానికి నిదర్శనం నూతి ప్రణతి విషయంలో నిజమైంది. ఓపెన్ క్యాటగిరీలో ఎంబిబిఎస్ సాధించి ఆనందంలో ముంచింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నూతి చలపతి మాట్లాడుతూ తాను డాక్టర్ కావాలన,, నే దేయంతో ఎంతగానో కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీట్ సాధించిన కూతురు పట్ల ఆయన ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఓపెన్ క్యాటగిరీలో ఆర్ వి ఎం మెడికల్ కాలేజీలో సీటు సాధించడం మామూలు విషయం కాదు. కానీ ప్రణతి పుట్టుకతోనే మంచి అవలక్షనాలు ఉండటంతో ఈ సీటు కైవసం చేస్తుందని ఆమె తోటి మిత్రబృందం ఆనందం వ్యక్తం చేస్తుంది.

# కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెపటైటిస్ బి వాక్సినేషన్ ప్రారంభం



**కరీంనగర్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో వైద్య సిబ్బంది, కార్మికులకు హెపటైటిస్ బి వాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, మెడికల్ సూపరింటెండెంట్ డా. వీరారెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తక్కియుద్దీన్, ఇమ్యూనైజేషన్ అధికారి డా. సాజిద్ లాంఛనంగా ప్రారంభించారు. నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం కింద నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా వైద్య సేవలందించే సిబ్బందికి రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఉద్దేశించారని అధికారులు తెలిపారు. మొత్తం 1166 మందికి ఇవ్వాల్సిన వాక్సిన్‌లో మొదటి రోజు 120 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా. నవీన, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, ఇతర వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాచారం లో స్వచ్ఛాభారత్ కార్యక్రమం





**యాచారం,సెప్టెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ కార్యక్రమలలో భాగంగా సోమవారం స్వచ్ఛాభారత్ కార్యక్రమం కూడ ఒకటి, ఇట్టి కార్యక్రమం యాచారం బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న వాటర్ ట్యాంక్ పరిసరాలలో శుభ్రం చేశారు . ఈకార్యక్రమం లో మాజి అధ్యక్షులు తాండ్ర రవీందర్,బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్ ఆంబోజి జగదీశ్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్,నారిమల్ల రమేష్, పుప్పాల శాంతి కుమార్,నడుకుడి కృష్ణ, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి,పల్లపు రవి, పల్లపు విజయ్, జపాలా శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహానికి బూర్గుల నవీన్ కుమార్ తొలి పూజ



**మహేశ్వరం, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపులి నాగారం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో దుర్గామాత విగ్రహానికి రెండో సంవత్సరం తొలి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఐదు సంవత్సరాల పాటు విగ్రహాన్ని ఇప్పించనున్నట్లు బీఆర్ఎస్ యువ నాయకుడు బూర్గుల నవీన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు లావణ్య, పాండు యాదవ్, పల్నాటి నరేష్, ఆయిలా శివ గౌడ్, మహిళా భక్తులు, చిన్నారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ పీస్ అవార్డు-2025



**కందుకూర్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ పీస్ అవార్డు –2025 లభించింది. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేశారు. విద్యార్థులు, యువత శాంతి మార్గంలో నడవాలని జంగారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# సీపీఐ జాతీయ మహాసభల్లో పాల్గొన్న కరీంనగర్ జిల్లా ప్రతినిధుల




**కరీంనగర్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సీపీఐ 25వ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రం చండీఘర్‌లోని కిసాన్ భవన్ (సురవరం సుధాకర్ రెడ్డి నగర్)లో ప్రారంభమయ్యాయి. తెలంగాణ నుంచి కరీంనగర్ జిల్లా ప్రతినిధులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి పాల్గొన్నారు.మహాసభల ప్రారంభ సభలో సర్దార్ భగత్ సింగ్ మేనల్లుడు జగన్ మోహన్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, పార్టీ పతాకాన్ని భూపిందర్ సాంబేర్ ఎగురవేశారు. మూడు రోజుల పాటు జరిగే ప్రతినిధుల సభలో పార్టీ కార్యకలాపాలపై చర్చలు జరుగుతాయని, మహాసభల స్ఫూర్తితో జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

# హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన



**హుస్నాబాద్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో సతీ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన మంత్రి, వర్షానికి కట్ట కోతకు గురైన ప్రాంతాల్లో తక్షణ మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగించాలని సూచించారు. బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఎల్లమ్మ చెరువు వద్ద ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. చెరువు నిండుగా ఉండటంతో కట్ట లోపల భారీ కేడ్లు, లైటింగ్, స్టేజి, సౌండ్ సిస్టమ్, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సమగ్ర మార్గదర్శకాలు ఇచ్చారు.స్థానిక ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించిన మంత్రి, వాటిపై అధికారులు స్పందించాలని ఆదేశించారు. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో బతుకమ్మ పండుగను కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

●ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలని, గ్రామ స్థాయి నుండి సంఘటితంగా ఏకతాటిపై నడవాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు.సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా సదస్సులు, సమావేశాల ద్వారా మున్నూరు కాపులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. మారుమూల గ్రామాల్లో కూడా సంఘాలను ఏర్పాటు చేసి, అన్ని రంగాల్లో కులాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు ద్వారా కాపులను ఒక తాటిపైకి తీసుకురావడం లక్ష్యమని తెలిపారు. కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, చల్ల హరిశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగమూర్తి, కార్యదర్శి పూదరి తిరుపతి, సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్, యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు మిడిదొడ్డి నవీన్ తదితర మున్నూరు కాపు బాంధవులు పాల్గొన్నారు.

# నవరాత్రి దీక్షలో బండి సంజయ్



**కరీంనగర్, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ మహాశక్తి దేవాలయంలో కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం అమ్మవారి దీక్షను స్వీకరించారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఆయన మాలాధారణ చేసి, నవరాత్రుల ముగింపు వరకు ఆలయంలోనే ఉంటారు.ఈ తొమ్మిది రోజులపాటు నిత్యం పూజా కార్యక్రమాల్లో పాల్గొంటూ దుర్గమ్మ సేవలో తరిస్తారు. దీక్ష కాలంలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకుండా, పూర్తిగా ఆధ్యాత్మికతలో లీనమవుతారు.

# వెళ్లి రావమ్మ గౌరమ..

●కోలాన్ గూడలో 2వ రోజు బతుకమ్మ వేడుకలు

●మొదటి రోజు ఎంగిలిపువ్వు బతుకమ్మ.. 2వ రోజు బతుకమ్మ సంబరాలు




**కందుకూర్,సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గుడా గ్రామంలో.. ఆడపడుచులు.. రెండో రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది . ఒకవైపు వర్షం వస్తున్న.. మహిళలు మాత్రం ఏ మాత్రం తగ్గకుండా మన సంస్కృతి గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ.. చిన్నలు పెద్దలు మహిళలందరూ కూడా గ్రామంలో కుల మతాలకు అతీతంగా.. ప్రతి ఒక్కరూ పాల్గొని రెండో రోజు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది.

# కరీంనగర్‌లో దుర్గానవరాత్రి ఉత్సవాలు ఆరంభం







**కరీంనగర్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ నగరంలోని ప్రకాశం గంజిలో నివాసమున్న రాచర్ల రమేష్, శ్రీదేవి దంపతులు తమ ఇంటి పూజ గదిని దేవాలయంగా మలచి దశాబ్దకాలంగా దుర్గానవరాత్రి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది తొలిరోజు ఉత్సవాలు మరింత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మికతతో నిండి సాగాయి.ఉదయం నుంచే కుటుంబ సభ్యులంతా నిష్ఠతో పాల్గొని పూజా గదిని దేవాలయంగా అలంకరించారు. అమ్మవారికి పూలతో, దీపాలతో, మంగళవాయిద్యాలతో శోభాయమానంగా శృంగారించారు. ఇంటి ఆవరణ అంతా పుణ్యక్షేత్రాన్ని తలపించేలా మారింది. భక్తులు, బంధుమిత్రులు, నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆనందభరితులయ్యారు.నిర్వాహకులు భక్తులకు ప్రసాదం అందించడమే కాకుండా, ప్రతి ఒక్కరికి భగవతి దీవెనగా చిరు కానుకలు అందజేయడం విశేషంగా నిలిచింది. ఆబాలగోపాలం హాజరైన ఈ కార్యక్రమం వారి ఇంటిని సందడిగా, వేడుకగా మార్చింది. పూజా గదిలో అమ్మవారి దర్శనం పొందిన ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ఆనందంతో మునిగిపోయారు. "అమ్మవారి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను నిర్వహించడం మా కుటుంబానికి పుణ్యఫలంగా భావిస్తున్నాం. భక్తులందరి సహకారంతో ఈ కార్యక్రమం మరింత ఘనంగా సాగుతోంది" అని రాచర్ల రమేష్ తెలిపారు. ఈ విధంగా, ఒక సాధారణ గృహం ఆధ్యాత్మికతతో నిండి, భక్తి శ్రద్ధలతో దేవాలయంగా మారిన దృశ్యం స్థానికంగా ప్రశంసలు పొందుతోంది.

# పోచంపల్లిలో క్రీడా ఉత్సాహం

● యువభారతం యూత్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్



**పోచంపల్లి, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** పోచంపల్లి గ్రామంలో ఆదివారం క్రీడా సందడి నెలకొంది. మై భారత్ కరీంనగర్ జిల్లా వారి సహకారంతో సదాశివపల్లి యువభారతం యూత్ అధ్యక్షుడు బుస రాకేష్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, చెస్, షాట్ పుట్, 100 మీటర్స్ రన్నింగ్ పోటీలతో గ్రామం క్రీడా రంగులలో ముస్తాబైంది.కార్యక్రమాన్ని జిల్లా మై భారత్ అధికారి రాంబాబు ప్రారంభించారు. అనంతరం యువజన సంఘాల నాయకులు రాపాక ప్రవీణ్, తోర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందించి అభినందనలు తెలిపారు. క్రీడా పోటీల్లో కెల్లెడు, చంజర్ల, వెల్ది గ్రామాల యువకులు తమ ప్రతిభను చాటుతూ బహుమతులు అందుకున్నారు. 100 మీటర్స్ రన్నింగ్‌లో ప్రశాంత్, అజయ్, చెస్‌లో అరవింద్, కృష్ణ, షాట్ పుట్‌లో అన్వేష్, వంశీకృష్ణ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తప్పేట రాకేష్, బండారి హరీష్, శ్రీకాంత్, సురేష్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా చైతన్యం పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్లగొండ ,సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా అధికారులు వారికి వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో మండల, గ్రామ స్థాయిలో పనిచేసే వారి సిబ్బందికి ఇదేవిధంగా ఆదేశించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 72 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు 46, తక్కినవి వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి.ఈ సోమవారం ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలు, భూములకు సంబంధించిన విషయాలు, తదితర అంశాలపై ఎక్కువ పిర్యాదులు వచ్చాయని తెలిపారు.

# దసరా లోపే రహదారుల భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

●టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సోమవారం ఆయన సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన భూ సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దసరా పండుగకు ముందే అన్ని జాతీయ రహదారుల భూ సేకరణ పనులు పూర్తి కావాలని చెప్పారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించి పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని ఉన్నారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని అన్నారు.

# తూప్రాన్ మండలంలో వర్షాల ప్రభావం

• మాసాయిపేటలో బోర్లలో ఉబికి వస్తున్న నీరు



**తూప్రాన్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తూప్రాన్ మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ప్రకృతి వైభవాన్ని చూపిస్తున్నాయి. గతంలో నీటి జాడ లేక బోరు బావులు ఎండిపోయిన పరిస్థితి నుంచి, ఇప్పుడు కేసింగ్‌ల ద్వారా నీరు ఉబికి వస్తుండటం రైతుల్లో ఆనందాన్ని నింపుతోంది. వర్షాలు బాగా కురవడంతో బోర్లలో నీరు పొంగిపోతుండటం, రాబోయే రెండు మూడు సంవత్సరాల పాటు నీటి కొరత లేకుండా వర్షాకాలం పూర్తయిందన్న భావనను కలిగిస్తోంది.ఇదే సమయంలో, దిగువ ప్రాంతాల్లో ఉన్న నారుమల్లు మునిగిపోవడంతో అక్కడి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. పంటలు నాశనమై, జీవనాధారం కోల్పోయిన రైతులు ప్రభుత్వ సహాయాన్ని కోరుతున్నారు. వర్షాలు ఒకవైపు ఆనందాన్ని, మరోవైపు ఆవేదనను మిగిల్చిన ఈ పరిస్థితిలో, బాధిత రైతులకు తక్షణ సహాయం అందించాలని గ్రామస్థాయి నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి వెల్లువెత్తుతోంది.వర్షాకాలం ఆశలు నింపినప్పటికీ, నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం స్పందించి, ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

• రఘు నాయక్




**వెల్దండ, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో సోమవారం ఉదయం ఉద్వేగభరిత వాతావరణం నెలకొంది. లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ గిరిజన సంఘాలన్నీ పిలుపునిచ్చిన నేపథ్యంలో, వెల్దండ మండల వైస్ ప్రెసిడెంట్ రఘు నాయక్‌ను పోలీసులు ముందస్తు చర్యగా ఎంజీ కాలనీ తండాలోని ఆయన నివాసంలో అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ అరెస్టుపై మండిపడిన రఘు నాయక్, "లంబాడి నాయకులను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం ఆగదు" అంటూ తనదైన శైలిలో స్పందించారు. ఎస్టీ రిజర్వేషన్ అంశంలో లంబాడీలకు మరియు ఆదివాసులకు మధ్య చిచ్చు పెట్టి, కొంతమంది తమ స్వార్థ రాజకీయాల కోసం అమాయక గిరిజనుల మధ్య వైరం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కులం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 25 సంవత్సరాల పాటు అనేక నష్టాలు ఎదుర్కొని, 1976లో ఏరియా రిమూవల్ యాక్ట్ ప్రకారం రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చబడిందని గుర్తుచేశారు. ఈ చట్టాన్ని తెలియక కొంతమంది ఆదివాసి మిత్రులను రెచ్చగొడుతూ, రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఇకనైనా వారు తీరును మార్చుకొని నిజాలను తెలుసుకోవాలని సూచించిన రఘు నాయక్, రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్ల అంశంపై పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం తక్షణంగా జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించకపోతే, తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి జీవితాల్లో మార్పు

• గంగాడి కృష్ణారెడ్డి



**హుజురాబాద్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుజురాబాద్ పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయాన్ని పురస్కరించుకుని బజాజ్ షోరూం సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజలందరూ ఉపయోగించే 80 శాతం వస్తువులపై తొలిసారిగా పన్ను తగ్గింపును కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు.జీఎస్టీ స్లాబులను సరళీకరించి, నిత్యవసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం, విలాసవంతమైన వస్తువులకు 40 శాతం పన్ను విధించడం ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. విదేశీ వస్తువుల వినియోగం తగ్గించి, మేడిన్ ఇండియా ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, మోడీ ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ దిశగా ముందుకెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పాటి రాజు, ఈదులకంటి రవీందర్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, పైళ్ల వెంకటరెడ్డి, బత్తిని రాజు, యాంసాని శశిధర్, సబ్బని రమేష్, కొడిమ్యాల పవన్, మోతె తిరుపతి, నీలం రవీందర్, తాళ్లపెల్లి దేవేంద్ర, పున్నం హరీష్, గుర్రం సంతోష్, చల్లూరి శ్రీధర్, యాట రాజేష్ ఖన్నా, రావుల పున్నమి, మర్రి రవీందర్, నరేష్ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఫిల్టర్ ఇసుక రవాణా

• రెండు ట్రాక్టర్లు, పైపులు స్వాధీనం




**మాడుగుల, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: మాడుగుల మండలంలో అక్రమ ఫిల్టర్ ఇసుక రవాణా ఉదంతం వెలుగులోకి వచ్చింది. సోమవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో మాడుగుల గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, ఫిల్టర్ ద్వారా తయారుచేసిన ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. అలాగే ఫిల్టర్ కోసం ఉపయోగించిన పైపులను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై స్పందించిన మాడుగుల ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఇసుక రవాణాకు బాధ్యులైన ట్రాక్టర్ ఓనర్లు, వారికి సహకరించిన బోరు ఓనర్ మరియు కూలీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

# సాయి మందిర్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయి మందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమం అక్టోబర్ 11న వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి మందిర్ కమిటీ సభ్యులు హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ప్రారంభోత్సవానికి హాజరయ్యేలా కోరిన ఈ ఆహ్వానంపై సీఎం సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, మందిర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.సాయి మందిర్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో భక్తిశ్రద్ధలతో కూడిన ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుందని నిర్వాహకులు తెలిపారు.

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ



**వరంగల్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య శరన్నవరాత్రి సందర్భంగా భద్రకాళి, పద్మాక్షి, రుద్రేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేయి స్తంభాల దేవాలయంలో దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు.అదే రోజు హనుమకొండ అంబేద్కర్ భవనంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1.70 కోట్ల విలువైన పథకాల లబ్ధి ప్రజలకు అందించారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడటం లేదని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. "ప్రజలే గద్దె దింపారు, మళ్లీ గద్దెపైకి రానివ్వరు" అంటూ నాయిని రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# జీఎస్టీ తగ్గింపుపై వ్యాపార వర్గాల హర్షం




**కరీంనగర్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలపై బీజేపీ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. పట్టణ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, గుగ్గిళ్ళ రమేష్ ఆధ్వర్యంలో వివిధ వ్యాపార సంస్థలను సందర్శించి, వినియోగదారులు, రైతులతో సంభాషించారు.తగ్గింపు ధరల వల్ల లాభం చేకూరుతోందని ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపార వర్గాలు జీఎస్టీ తగ్గింపుతో టర్నోవర్ పెరిగి, లాభాలు అధికంగా వస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# లాభాల్లో వాటా ప్రకటనపై అసంతృప్తి

• సింగరేణి యాజమాన్యంపై ఏఐటీయూసీ నిరసన



**రామగుండం, సెప్టెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం గత ఏడాది పక్కకు పెట్టిన 2,289 కోట్ల నిధులు, ఈ సంవత్సరం ప్రకటించిన 4,034 కోట్ల నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారన్న విషయంపై వివరాలు వెల్లడించకుండా లాభాల్లో 34 శాతం వాటా ప్రకటించడాన్ని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తీవ్రంగా నిరసించింది.హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో యాజమాన్యం ఈ లాభాల్లో వాటా ప్రకటనను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా తీసుకున్న తీర్మానం సరైనది కాదని, కార్మికుల సమస్యలపై దసరా తర్వాత చర్చించేందుకు అంగీకరించిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు.సెప్టెంబర్ 19న అన్ని డివిజన్లలో జీఎం కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించిన కార్మికులు, సెప్టెంబర్ 20న సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సమస్యలు వివరించారు. కానీ, యాజమాన్యం చర్చలు జరపకుండా సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఏకపక్షంగా లాభాల ప్రకటన చేయడం అసంతృప్తికి దారితీసిందని పేర్కొన్నారు.సింగరేణి భవన్‌లో జరిగిన సమావేశంలో సంస్థ సీఅండ్ఈండి బలరాం, ఏఐటీయూసీ నేతలు మిరియాల రంగయ్య, కే. సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, ఎల్. ప్రకాష్, అక్బర్ అలీ, వంగ వెంకట్, బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అటెంప్ట్ 2025 పరీక్షతో ప్రతిభకు పట్టం

• అల్ఫోర్స్ విద్యాసంస్థల వినూత్న కార్యక్రమం



**కరీంనగర్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో "అటెంప్ట్ 2025" పేరుతో ప్రతిభ పరీక్షను అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఘనంగా ప్రారంభించాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ కల్పించడం లక్ష్యంగా ఈ పరీక్షను నిర్వహిస్తున్నామని సంస్థ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ పరీక్షలో ఎస్ఎస్సీ, సీబీఎస్ఈ 10వ తరగతి విద్యార్థులు మొత్తం 634 మంది పాల్గొన్నారు. రెండు రోజుల్లో ఫలితాలు ప్రకటించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు, అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ప్రవేశ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రారంభానికి ముందు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి మార్గదర్శకాలు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తల్లిదండ్రుల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్‌లో మూడు రోజుల ఆదివాసి శిక్షణ శిబిరాలు

• కోట్యా నాయక్



**కరీంనగర్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పిసిసి ఎస్.టి. సెల్ సమన్వయకర్త కోట్యా నాయక్, జిల్లా కాంగ్రెస్ ఎస్.టి. సెల్ అధ్యక్షులు బానోతు శ్రావన్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివాసీ నేతలతో కలిసి సోమవారం పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ నెల 25, 26, 27 తేదీల్లో రాష్ట్ర ఆదివాసి సెల్ కార్పొరేషన్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ నేతృత్వంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఆదివాసి శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు కోట్యా నాయక్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా నేతలు హాజరవుతారని చెప్పారు.ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై శ్రమదానం కార్యక్రమంలో పాల్గొంటారని, ప్రముఖ విద్యావేత్తలు ఆదివాసీల చరిత్ర, సమస్యలపై ప్రసంగిస్తారని వివరించారు. శిబిరాల్లో హక్కులు, అభివృద్ధి, నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.పురుషులు, మహిళా కార్యకర్తలకు భోజనంతో పాటు అన్ని వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసి కార్యకర్తలు, అభిమానులు తప్పకుండా పాల్గొనాలని పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కుర్ర పోచయ్య, లావుడియా రంగా నాయక్, సుధాకర్ నాయక్, మోతిలాల్ నాయక్, వినోద్ నాయక్, బాలు నాయక్, సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి లక్ష్మణ్ కుమార్





**ధర్మపురి, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ధర్మపురి నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. సుమారు 54 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజ్, సీసీ రోడ్లను ఆయన అధికారులతో, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి" అని తెలిపారు. గ్రామ సమస్యలు, కులసంఘాల భవనాల నిర్మాణంపై త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదే రోజు గొల్లపెల్లి మండలంలోని దమ్మన్నపేట, ఆత్మకూరు గ్రామాల్లో కూడా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గొల్లపెల్లి గ్రామంలో 20 లక్షలతో డ్రైనేజ్, సీసీ రోడ్లు, శ్మశాన వాటిక, ఎస్సీ సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. దమ్మన్నపేటలో 5 లక్షలతో అంగన్వాడీ భవనం, ఆత్మకూరులో 5 లక్షలతో ఎస్సీ సంఘ భవనం, బీరయ్య దేవాలయం వద్ద రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీ దుర్గాభవానీ శరన్నవరాత్రులు




**కరీంనగర్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీ దుర్గాభవానీ ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు బ్రాహ్మీ అలంకరణలో హంస వాహనంపై అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ ప్రత్యేక హారతులు సమర్పించి, కలశస్థాపన, చతుష్షష్ట్యుపచార పూజ, చండీహోమం, కన్యాసువాసినీ పూజలు నిర్వహించారు. భక్తులు చీరేసారె పెట్టి, ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీహోమం అనంతరం గంగాహారతులు సమర్పించడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిపోయాయి. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, కమిటీ సభ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, పల్లెర్ల శ్రీనివాస్, రాచమల్ల ప్రసాద్, తొడుపునూరి వేణుగోపాల్, చీకటిమల్ల అశోక్‌కుమార్, రాచమల్ల శ్రీనివాస్, రమేష్, పడకంటి వినోద్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కుంటలను తలపిస్తున్న తెలకపల్లి మండల రోడ్లు






**తెలకపల్లి,సెప్టెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలకపల్లి మండల కేంద్రంలోని, 7వ వార్డులో వర్షం ద్వారా వరద నీటితో సీసీ రోడ్డు పూర్తిగా నిండిపోవడం సంవత్సరాలు తరబడి ఇది ఇలాగే కొనసాగుతుండడం రోడ్డు ప్రక్కన ఉన్న ప్రజలు వరద నీరుని పారల సహాయముతో కాలువలోకి పారదోలడం జరుగుతుంది. వర్షం ద్వారా వచ్చే వరద నీటి కి డ్రైనేజీ సదుపాయం లేకపోవడం బాధాకరం అని మండల ప్రజలు కోరుతున్నారు. మరియు దీనికి శాశ్వత పరిష్కారం చూపించవలసిందిగా మండల కార్యదర్శి కి,లిఖితపూర్వకముగా ఫిర్యాదు చేసిన ఫలితం మాత్రం శూన్యంగా కనబడుతుంది. లింగాల రోడ్డు వెంట ఏ ప్రక్కన చూసిన పారిశుద్ధ్య లోపం కనబడుతుండడం ప్రజలు తీవ్రమైన అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామపంచాయతీ ప్రత్యేక పరిపాలన అధికారి మరియు మండల ఎంపీడీవో స్పందించి దీనిపైన తగుచర్యలు తీసుకుని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఎలక్షన్లు ఎప్పుడైనా బీజేపీదే విజయం

● ఆకుల రాజేందర్



**కరీంనగర్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బూతు అధ్యక్షుల ప్రక్షాళన కార్యక్రమం ఈ నెల 25 నుంచి ప్రారంభమవుతుందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తెలిపారు. కార్యకర్తలే బీజేపీ విజయానికి పునాది అని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, పుల్లూరు ఈశ్వర్, దొంగల రవి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో జీఎస్టీ 2.0 అమలుకు పురస్కారంగా పాలాభిషేకం






**పెద్దపల్లి, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జీఎస్టీ 2.0 అమలులోకి వచ్చిన సందర్భంగా పెద్దపల్లి జండా చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నేతలు పాలాభిషేకం చేశారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం మాట్లాడుతూ, జీఎస్టీ బచత్ ఉత్సవ్ ద్వారా ప్రజలకు పొదుపు, సులభ కొనుగోలు అవకాశాలు కలుగుతాయని తెలిపారు.

నవరాత్రుల మొదటి రోజు నుంచే కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చాయని, ఇది ఆత్మనిర్భర్ భారత్ దిశగా కీలక అడుగుగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మౌట్టం నర్సింగం, అక్కేపల్లి క్రాంతి కుమార్, శివంగారి సతీష్, మొర మనోహర్, పెండ్యాల కరుణాకర్ తదితర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై రైతు కమిషన్ సమీక్ష

● వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత అవసరం



**హైదరాబాద్, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

హైదరాబాద్‌లోని రైతు కమిషన్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ రంగ సమస్యలపై సమీక్ష సమావేశం జరిగింది. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, ఆర్థిక నిపుణులు డి. నర్సింహారెడ్డి, కమిషన్ సభ్యులు భవానీ రెడ్డి, గడుగు గంగాధర్, భూమి సునీల్, వ్యవసాయ అధికారులు హరి వెంకట ప్రసాద్, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు, అధిక యూరియా వాడకం, గిట్టుబాటు ధరల సమస్య, మార్కెట్ దళారీ వ్యవస్థ, సేంద్రియ వ్యవసాయం, ఉద్యానవన పంటల ప్రోత్సాహం వంటి అంశాలపై చర్చ జరిగింది. కౌలు రైతుల సమస్యలు, అప్పుల భారం వల్ల ఆత్మహత్యలు వంటి విషాద ఘటనలపై ఆందోళన వ్యక్తమైంది. గత పదేళ్లలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. ములుగు, గద్వాల్ జిల్లాల్లో విత్తన రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో కమిషన్ విజయవంతమైందని తెలిపారు. విత్తన చట్టం అమలుతో రైతులకు మరింత లాభం చేకూరుతుందని, సన్నాలకు బోనస్ వల్ల వరివైపు మొగ్గు పెరుగుతోందని, మిగతా పంటల విస్తీర్ణం తగ్గకుండా చూడాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచించారు. రైతు కమిషన్ రైతులకు నిత్యం అందుబాటులో ఉండి అద్భుతంగా పని చేస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ ప్రశంసించారు.

# ఉచిత కంటి పొర చికిత్స శిబిరం విజయవంతం





**తెలకపల్లి, సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలకపల్లి మండల కేంద్రంలోని చీమర్ల లక్ష్మారెడ్డి విద్యా ప్రాంగణంలో శంకర నేత్రాలయ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ప్రారంభమైంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా, మైక్రోస్కోపిక్ స్మాల్ ఇన్సియేషన్ పద్ధతిలో కుట్లు లేకుండా ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. కంటి అద్దాల ఆపరేషన్ చేసిన వారికి ఉచిత మందులు అందించబడతాయని నిర్వాహకులు చీమర్ల జగదీశ్వర్, హేమలత తెలిపారు. కంటి పొర సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ కోఆర్డినేటర్ రమేష్ రెడ్డి, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ ఇన్‌చార్జి కుమార్, కాలేజ్ కరస్పాండెంట్ రాజమహేందర్, రెడ్డి రవీందర్ రెడ్డి, వారణాసి శ్రీను, మల్లేష్ గౌడ్, కిరణ్, రాముడు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షం -అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వరంగల్,సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

:సేవా పక్షం -అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొని మొక్కను నాటారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్కను సేవాపక్షం కో-కన్వీనర్లు కొంతం సంగీత్, కర్నే రవీందర్ ఆధ్వర్యంలో రంగశాయిపేట నాగమయ్య దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్, మహమ్మద్ రఫీ, బోరిగం నాగరాజు, బిజెపి నాయకులు మోహనా చారి, జనార్ధన్, అరుణ్, వాసుదేవ్, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, బక్కి రంజిత్, మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత, మార్త ఉషారాణి, స్వర్ణజ రాజేశ్వరి, స్వరూప మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రులు సందర్భంగా బస్సు యాత్ర

● -పి ఎస్ ఆర్ ఎన్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు బస్సు యాత్ర

● -పత్తికొండ నుండి బస్సు బయలుదేరు సమయం 28వ తేదీన




**పత్తికొండ**
**సెప్టెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

దసరా శరన్న రాత్రుల సందర్భంగా వైఎస్ఆర్ ట్రావెల్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ పి.శ్రీరామలు నాయుడు టూర్ ఆర్గనైజింగ్ పి.గిరిస్ నాయుడు లు అన్నారు. సోమవారం పత్రిక ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ ఆదివారం సాయంత్రం బస్సు పత్తికొండ నుండి బయలుదేరుతుందని వివిధ దేవాలయాలు యాత్రలకు వెళ్లేవారు 2999 రూపాయలుతో ముందుగానే సీటును బుక్ చేసుకోవాలని సూపర్ లగ్జరీ బస్సు 2 ప్లస్ 2 సీట్స్ కలవు యాత్రలకు వెళ్లే ప్రయాణికులకు ఉదయం టిఫిన్ కలదు రెండు పూటలు భోజనం మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలోనే వుంటుందని అన్నారు. ఒక శక్తి పీఠము రెండు పంచభూతాల లింగ దర్శనం యాత్రికులకు చూపించబడుతుందని అన్నారు. ఆసక్తి కలవారు ఈ క్రింద మొబైల్ నెంబర్ కు కాల్ చేసి బస్సు సీటును రిజర్వేషన్ చేయించుకోగలరని సూచించారు. మొబైల్ నెంబర్ 7799 360 662,8897 590 817